శ్రీ శివాష్టోత్తర శతనామ స్తోత్రమ్

శ్రీరస్తు

- భావార్థముతో -

శుభమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ శివాష్టోత్తర శతనామ స్తోత్రమ్ - భావార్థముతో -

ధ్యానమ్:

ధవళ వపుష మిందోర్మండలే సన్నివిష్టం
భుజగ వలయహారం భస్మదిగ్ధాంగమీశం।
మృగయ పరశుపాణిం చారు చంద్రార్ధమౌళిం
హృదయ కమల మధ్యే సంతతం చింతయామి।

\- - - = - - -

01\. శివో మహేశ్వరః శంభుః పినాకీ శశిశేఖరః।
వామదేవో విరూపాక్షః కపర్ధీ నీలలోహితః॥

శుభముల నొనగూర్చువాడు - పునః సృష్టిని తనయందు భద్రపరచి తిరోధాన మొనరించువాడు - భక్తులకు శుభముల నిచ్చుచూ సంరక్షించువాడు - పినాకము అను ధనుస్సు గలవాడు - శిరస్సు పైన చంద్రుని దాల్చువాడు - అలౌకిక సౌందర్యవంతుడు - విశేష త్రినేత్రములు గలవాడు - అందమైన జటాజూటము గలవాడు - ఎరుపు, నలుపు వర్ణ సమ్మిళితమైన వన్నెతో ప్రకాశించువాడు అగు శివునకు నమస్కారము.

02\. శంకర శూలపాణిశ్చ ఖట్వాంగీ విష్ణువల్లభః।
శిపివిష్ఠోంబికానాథః శ్రీకంఠో భక్తవత్సలః॥

శుభము కల్గించువాడు - చేతియందు శూలము ధరించిన వాడు - మంచపు కోడు ఆయుధముగా గలవాడు - విష్ణుమూర్తికి నాయకుడు - సర్వోన్నతమునందుండువాడు - ఆదిశక్తికి భర్తయైన వాడు - విషము నిలిపిన కంఠము గలవాడు - భక్తులయందు వాత్సల్యము గలవాడు అగు శివునకు నమస్కారము.

03. భవశ్శర్వ స్త్రిలోకేశ శ్శితికంఠ శ్శివాప్రియః।
ఉగ్రఃకపాలీ కామారి అంధకాసుర సూదనః॥

సర్వమును జన్మింప చేయువాడు - సర్వమును శాసించువాడు - ముల్లోకములకు అధిపతియైనవాడు - నల్లని కంఠము గలవాడు - పార్వతీ దేవికి ప్రియమైనవాడు - సంహారావేశము గలవాడు - బ్రహ్మ కపాలమును ధరించినవాడు - మన్మథునికి శత్రువైనవాడు - అంథకాసురుని వధించినవాడు అగు శివునకు నమస్కారము.

04. గంగాధరో లలాటాక్షః కాలకాలః కృపానిధిః।
భీమః పరశుహస్తశ్చ మృగపాణి ర్జటాధరః॥

గంగను ధరించినవాడు - నొసటియందు కన్ను గలవాడు - యమునికి సైతం మృత్యువు వంటివాడు - కరుణకు గని వంటివాడు - భయము గొలుపువాడు - గండ్రగొడ్డలిని చేత ధరించినవాడు - చేతిలో లేడిని ధరించినవాడు - జడలను ధరించినవాడు అగు శివునికి నమస్కారము.

05. కైలాసవాసీ కవచీ కఠోర స్త్రిపురాంతకః।
వృషాంకో వృషభారూఢో భస్మోద్ధూళిత విగ్రహః॥

కైలాసమునందు నివసించువాడు - నిత్యము కవచము ధరించినవాడు - ఋజుగామి - త్రిపురాలను దహించినవాడు - వృషభము తనకు చిహ్నముగా గలవాడు - వృషభముపై నెక్కి యుండువాడు - నిలువెల్లా భస్మమును పులుముకొని యుండువాడు అగు శివునికి నమస్కారము.

06. సామప్రియ సర్వమయః స్త్రయీమూర్తిరనీశ్వరః।
సర్వజ్ఞః పరమాత్మాచ సోమః సూర్యాగ్నిలోచనః॥

సామవేదమందు ప్రేమ గలవాడు - అన్నింటి యందునా ప్రాణరూపమున ప్రవర్తించెడివాడు - బ్రహ్మ, విష్ణు, రుద్రుడు అను మూడు రూపములను ధరించినవాడు - తనపై అధికారము చేయగలవారెవరునూ లేనివాడు - అన్ని విషయములు క్షుణ్ణంగా తెలిసినవాడు - విష్ణువుకు ఆత్మయైనవాడు - సూర్యుడు, చంద్రుడు, అగ్ని అను ముగ్గురూ నేత్రములుగా గలవాడు అగు శివునకు నమస్కారము.

07. హవిర్యజ్ఞమయ స్సోమః పంచవక్త్రస్సదాశివః।
విశ్వేశ్వరో వీరభద్రో గణనాథః ప్రజాపతిః॥

క్రతువులందలి హోమార్పిత ద్రవ్యరూపుడు - యజ్ఞము నంతటా విస్తరించి యుండెడివాడు - యజ్ఞమే తన రూపముగా కలవాడు - ఉమాదేవితో కూడియుండు వాడు - నలుదెసలకు నాలుగున్నూ, ఊర్ధ్వమునకొక ముఖమున్నూ గలవాడు - నిత్యము మంగళములు కలిగించువాడు - సృష్టి మొత్తమునకు అధినాయకుడు - వీరభద్రా వతారమును ధరించినవాడు - అన్ని ప్రమధగణములకు నాయకుడు - సంతాన కారులందరికీ అధిపతి అయిన వాడు అగు శివునకు నమస్కారము.

08. హిరణ్యరేతా దుర్ధర్షో గిరిశో గిరీశోనఘః।
భుజంగ భూషణో భర్గో గిరిధన్వా గిరిప్రియః॥

బంగారము వీర్యముగా గలవాడు - దర్శింప వీలుగానివాడు - కైలాసగిరికి ప్రభువు - కొండలయందు శయనించువాడు - పాపము లేనివాడు - నాగాభరణములు గలవాడు - అజ్ఞానమును పోగొట్టువాడు, మేరు పర్వతమును ధనుస్సుగా ధరించినవాడు - కొండలయందు ప్రేమగల వాడు అగు శివునకు నమస్కారము.

09. కృత్తివాసాః పురారాతిః భగవాన్ ప్రమధాధిపః।
మృత్యుంజయః సూక్ష్మతనుః జగద్వ్యాపీ జగద్గురుః॥

ఏనుగుతోలు వస్త్రముగా కప్పుకొనువాడు - త్రిపురములను హరించినవాడు - ఆధిపత్య, ఐశ్వర్య, వైరాగ్య, నిత్యత్వాది భగషట్కమును కలవాడు - ప్రమథగణము లన్నింటికి నాయకుడు - మృత్యువును గెలిచినవాడు - శరీరధారుల స్థూల, దేహాంతర్గత సూక్ష్మదేహమునందు ఆవాసముండువాడు - సర్వ ప్రపంచమందునా వ్యాపించినవాడు - జగత్తునకు తండ్రీ, గురువూ యైనవాడు - అగు శివునికి నమస్కారము.

10. వ్యోమకేశో మహాసేనః జనకశ్చారు విక్రమః।
రుద్రో భూతపతిః స్థాణుః రహిర్బ్రుధ్న్యో దిగంబరః॥

ఆకాశమే తల నీలాలుగా భాసించువాడు - కుమారస్వామికి తండ్రియైనవాడు - సొగసైన పరాక్రమము గలవాడు - ప్రళయవేళ సర్వులనూ దుఃఖ పరచువాడు - సర్వుల దుఃఖమునూ పోగొట్టువాడు - భూతప్రేతాదులకెల్లా యజమాని - ఎట్టి చలనము లేనివాడు - దివారాత్రాతీతుడైన వాడు - దివ్యుడూ అగు శివునకు నమస్కారము.

11. అష్టమూర్తి రనేకాత్మా సాత్త్వక శ్శుద్ధవిగ్రహః।
శాశ్వతః ఖండపరశుః అజః పాశవిమోచకః॥

భూమి, నీరు, నిప్పు, గాలి, ఆకాశము, సూర్యుడు, చంద్రుడు, ఆత్మ అను ఎనిమిది మూర్తులలో ఇంద్రియ గోచరమగుచున్నవాడు - అనేక విధములుగా అలరారువాడు - సత్వగుణముతో నుండువాడు - స్వచ్ఛముగా భాసించువాడు - సర్వకాలములయందు ఉన్నట్లు లేకుండుటయు, లేనట్లు వుండుటయూ గలవాడు - గండ్ర గొడ్డలి ధరించి, పరశువను రాక్షసుని ఖండించినవాడు - పుట్టుక అనునది లేనివాడు - సంసార బంధము లన్నింటి నుండి విముక్తి కలిగించెడి వాడు అగు శివునకు నమస్కారము.

12. మృడః పశుపతిర్దేవో మహాదేవో వ్యయోహరిః।
పూషదంత బిదవ్యగ్రో దక్షాధ్వర హరో హరః॥

నిత్యమూ సుఖం కలిగించువాడు - సంసార బంధాలనే పాశాలతో బంధింపబడ్డ జీవులందరికి యాజమాన్యము వహించువాడు - దివ్యమైనవాడు - దేవతలందరిలోనూ శ్రేష్ఠుడైనవాడు - పూషుడను సూర్యుని యొక్క దంతములు రాలగొట్టినవాడు - ఎటు వంటి తాపమును పొందని వాడు - దక్షుని యజ్ఞమును నాశనము చేసినవాడు - అన్నిటిని హరించువాడు అగు శివునికి నమస్కారము.

13. భగనేత్ర భిదవ్యక్తః సహస్రాక్ష సహస్రపాత్।
అపవర్గ ప్రదోఽనంతః స్తారక పరమేశ్వరః॥

భగుడనే సూర్యుని కండ్లను ఊడబెరికినవాడు - వేయి పాదములు గలవాడు - మోక్షమును యిచ్చువాడు - తుది అనునది లేనివాడు - సంసార సాగరమును తరింప జేయువాడు - లౌకిక జగత్తుకు అతీతమైనది, చావు పుట్టుకలు లేనిదీ, శాశ్వతమైనదీ అయిన పరమ పదమునకు ప్రభువు అగు శివునకు నమస్కారము.

. ఏవం శ్రీశంభు దేవస్య నామ్నాం అష్టోత్తరం శతం॥

- - ॥ శ్రీ శివాష్టోత్తర శతనామ స్తోత్రం సమాప్తం ॥ - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute